# నల్లమలను టూరిజం హబ్‌గా మారుస్తా

**అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని నాగర్‌కర్నూల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ అన్నారు. మంగళ వారం తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో దోమలపెంట అక్కమహాదేవి గృహాలను సందర్శించుకునేందుకు మూడు సఫారీ వాహనాలను జిల్లా అటవీ శాఖ అధికారి డిఎఫ్ రోహిత్ గోపిడితో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దోమలపెంట నుండి అక్కమహా దేవి గృహాలకు వెళ్లేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకులు నల్లమల అం దాలు, జంతు జాతులు పక్షి జాతులు, వక్షజాతులను వీక్షించేందుకు అనువైన పర్యాటక ప్రాంతం నల్లమల్ల అని అన్నారు. అక్కమహా దేవి గృహాలను సందర్శించి గృహలోని శివలింగాన్ని దర్శించుకున్నారు. నల్లమల ప్రాంతంలో ఎలివేటర్ కారిడార్ ఏర్పాటు కొరకు రూ.7.7 కోట్ల ప్రపోజల్స్ పంపామని, ఈ ఎలివేటర్ కారిడార్ 55 కిమీ దూరం ఉండగా 42 కిమీ అడవి మార్గాన వెళుతున్నదని, దీనికి నష్టపరిహారం కూడా కేంద్రానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తామని, ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు నాయకులు పాల్గొన్నారు.



మూడు సఫారీ వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

# పల్లెల్లో ప్రభుత్వ వైద్యం పటిష్టం

- రాష్ట్రస్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ఒకే వైద్యం
- విద్యా, వైద్యం, ఇరిగేషన్‌పై ప్రత్యేక దృష్టి
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 13 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం ఇరిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు ప్రభుత్వ పరంగా అందించే వైద్యం మెరుగ్గా అందించేందుకు తగిన చర్యలు చేపట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పద్మభూషణ్ డాక్టర్ ప్రసాద్‌రావు సారధ్యంలో జన విజ్ఞాన వేదిక సంస్థ సోమవారం వనపర్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వైద్య అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పద్మభూషణ్ అవార్డు గ్రహీత ప్రసాద్ రావును పూల మాలలు, శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం పరిధిలో వైద్య సేవలను బలోపేతనికి కావలసిన మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేశామని, జిల్లా కేంద్రానికి 502 బెడ్ల నూతన ఆసుపత్రి మంజూరు అవుతుందని తెలిపారు. జన విజ్ఞాన వేదిక చేపట్టే కార్యక్రమాలకు తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి, జన విజ్ఞాన వేదిక సమన్వయకర్త నరేందర్, నారాయణ, జితేందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పద్మభూషణ్ అవార్డు గ్రహీత ప్రసాద్ రావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

# జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 13 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆనందాల సంక్రాంతి రోజు ప్రజలు చేపట్టే కా ర్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరు తూ, జిల్లా ప్రజలు సం క్రాంతి పండగను ఆనం దోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సం తోష్ అన్నారు. సం క్రాంతి పండగను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ వేళ తెలుగు లోగిళ్లు అలనాటి అనుభూతులకు వేధికలుగా మారుతాయని, ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్ళకు పండగ సమయానికి చేరుకొని సందడిగా మారుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయం వేసే ముగ్గులు, గొబ్బెమ్మలు అక్కడ ఉండే సందడి ఎంతో ఆనందాన్నిస్తుందని, ధాన్యం ఇళ్ళకు రావడంతో పాటు సిరిసంపదలతో రైతులతో పాటు అందరూ జరుపుకొనే ఈ సంక్రాంతి పండగ ప్రజల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొందని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. గ్రామాలతో పాటు ప్రస్తుతం పట్టణాల్లో సైతం ముగ్గులు, గంగిరెద్దులు, హరిదాసు పాటలు, గాలిపటాల సందడితో పాటు ఇళ్ళల్లో పిండివంటలు, పశువుల ప్రదర్శనలు సంక్రాంతి శోభను సంతరించుకొని మంచి వాతావరణంలో ప్రజలు గడుపుతారని తెలిపారు. అలాగే గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్తు వైర్లు, ఇళ్ళపై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆనందోత్సాహాల మధ్య పండగ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ బాదావత్ సంతోష్ సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.



జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

# ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి జనవరి 13 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణం 20వ వార్డులో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఆదివారం ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో 40 మంది మహిళలు పాల్గొనగా 1 వ బహుమతిగా శిరీష, 2 వ బహుమతి శ్రావణి , 3 వ బహుమతి మన్నెమ్మ గెలుపొందారు. గెలుపొందిన ముగ్గురు మహిళల తోపాటు పోటీలో పాల్గొన్న 37 మంది మహిళలకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి, స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ ,మున్సిపల్ కౌన్సిలర్స్ చంద్రకళ ,ఎల్ఐసి కృష్ణ సుమిత్ర ,యాదగిరి ,విభూతి నారాయణ ,జయసుధ మధు గౌడ్ ,వినోద్ గౌడ్ ,తిరుపతి రెడ్డి ,మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు ,టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ,ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఈరపోగు శ్రీనివాసులు ,గంధం సంగాకర ,ఈరపోగు అంజి, అస్లాం ,ఫజల్ ,కేడిఆర్ పజిల్ తదితరులు పాల్గొన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# సంబురాల.. సంక్రాంతి

- భోగితో మొదలయ్యే మూడు రోజుల పండుగ
- ఇండ్ల ముందు ముగ్గులు..గొబ్బెమ్మలతో వేడుకలు
- ఇండ్లకు బంతి పూలు, మామిడి ఆకులతో తోరణాలు
- గాలిపటాలు, ఎద్దులబండ్ల పోటీలు
- ఉత్సాహంగా జరుపుకొనేందుకు సిద్ధమైన ప్రజలు



ఏర్పాటు చేసిన రంగుల దుకాణం

**భూత్పూర్, జనవరి 13, ప్రభాతవార్త :** భోగిమంటల భగభగలు..ఇళ్లలోగిళ్లలో రంగవల్లులు..గంగిరెద్దుల విన్యాసాలు..హరివాసుల సంకీర్తనలు వెరసి మూడ్రోజుల ముచ్చటైన పండుగ సంక్రాంతి. ఇంటి లోగిళ్లలో రంగురంగుల రంగవల్లులు, రంగవల్లుల నడుమ ముచ్చట గొలిపే గొబ్బెమ్మలు, హరిదాసుల సంకీర్తనల మేలుకొలుపు, గంగిరెద్దుల విన్యాసాలు, భోగిమంటల భగభగలు, చక్కెర పొంగలి తీపి వంటకాలు, పిండి వంటలు, మద్యం, మాంసాలు సేవనాలు వెరసి గ్రామాల్లో సంక్రాంతి పండుగ జోరును గుర్తు చేస్తాయి. సూర్యుడు కర్కాట రేఖ నుంచి మకర రేఖన ప్రవేశించడం వల్ల దీన్ని మకర సంక్రాంతి అని పిలుస్తారు. సంక్రాంతి పండుగ ప్రతీ ఏటా పుష్య మాసం దక్షిణాయన ముగింపు మరుసటి రోజున ఆరంభమై మూడ్రోజుల పాటు ఉంటుంది. సంక్రాంతి అంటేనే రైతుల పండుగని చెప్పవచ్చు. ప్రతి ఇంట ధాన్యలక్ష్మి నిండుకుని రైతు చేతినిండా డబ్బులు ఉంటున్న ఏకైక పండుగ సంక్రాంతని చెప్పాలి. మూడ్రోజుల ముచ్చటైన సంక్రాంతిని తొలి రోజు భోగి పండుగని, దీన్నే భోగభాగ్యాల పండుగని చెబుతారు. రెండో రోజు మకర సంక్రాంతి, పులగం పండుగని, తీపి పండుగని, చివరి రోజున కనమ పండు గని పిలు స్తారు. సంక్రాంతిని పట్టణాలలో కంటే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎంతో ప్రీతిగా నిర్వహిస్తారు. భోగి రోజు ఇంటి ముందర భోగి మంటలు వేసి ఇంట్లోని పాత దుస్తులు, పాత వస్తువుల్ని భోగమంటల్లో వేస్తారు. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో తిలకాష్ట మంట వేసి దాని కింద తమ కుటుంబ సభ్యుల్ని ఉంచి తిప్పుతారు. చిన్న పిల్లలకు రేగిపండ్లు, నువ్వుల పిండితో తలంటు స్నానాలు చేయిస్తారు. కొత్త దుస్తుల్ని వేసుకుని గాలి పటాలేగురవేస్తారు. హరిలో రంగహరి అంటూ హరిదాసులు సంకీర్తనాలాపనలు చేస్తు మేల్కొలుపు తారు. ఇక రెండో రోజు జరిపేది మకర సంక్రాం తి. సూర్యుడు కర్కట రేఖ నుంచి మకర రేఖలో ప్రవేశించడం వల్ల మకర సంక్రాంతిగా పిలుస్తారు. శ్రీమహావిష్ణువు కు బహుప్రతికరమైన ధనుర్మాసం కావడంతో మకర సంక్రాంతి రోజున తలంటు స్నానాలాచరించి కొత్త దుస్తులు ధరించి కొత్త కుండల్లో పాలు పొంగించి పొంగలి వంటలు వండి పులుగం పేరిట తీపి వంటకాలు చేసి ప్రత్యేకంగా తమ ఆరాధ్యదైవాలకు నైవేద్యాలుగా సమర్పి స్తారు. రైతులు తమకు జీవనాధారాలైనకాడెద్దుల్ని రంగులతో అలంకరించి వాటికి ప్రత్యేకంగా నైవేద్యాలు సమర్పించి పూజిస్తారు. ఎద్దుల బండ్లను కట్టి ఆలయాల చుట్టూ తిప్పుతారు. కరకరలాడే జంతికలు, సకినాలు, గారెలు, బూరెలతో పిండి వంటకాలు తయారు చేసుకుని ఇంటిల్లి పాది ఆస్వాదిస్తారు. సంక్రాంతి అంటేనే ఆడపడుచులు, కొత్త అల్లుళ్లకు బహుప్రతి అని చెప్పవచ్చు. ఇక సంక్రాంతి చివరి రోజును కనుమ పండగగా పిలుస్తారు. కనుమ రోజు పండివంటలతో పాటు మాంసాహార భోజనాలు బహుప్రీతిగా వండి తమతో పాటు తమ బంధువులను విందుకు పిలిచి ఇంటిల్లిపాది ఎంతో ఆనం దంగా ఆస్వాదిస్తూ సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహిస్తారు. సంక్రాంతి పండుగను పట్టణాలలో కంటే గ్రామీణ ప్రాంతాలలో కన్నుల పం డువగా ఎంతో సంబురంగాను, ఘనంగాను నిర్వహిస్తారు. కొన్ని ప్రాంతాలలో ఎద్దుల బండ్ల పోటీలు, కోళ్ల పందాలు నిర్వహిస్తుంటారు. తెలంగాణలో మూడ్రోజు లు నిర్వహిస్తే, ఆంధ్రాలో ఈ పండుగను నెల రోజుల నుంచే నిర్వహించడం ఆన వాయితీ. ఏదేమైనా సంక్రాంతి పండుగ పట్టణ, గ్రామీణ ప్రాం తాలలో చిన్నారులు మొదలు పండు ముదుసలి వరకు ఆడపడుచులు, రైతులు, మహిళలు ఎంతో ఆనందంగా జరుపుతారని చెప్పక తప్పదు.







జడ్చర్లలో గాలిపటాల వద్ద సందడి

## మన్యంకొండలో వైభవంగా

# గోదాదేవి కళ్యాణమహోత్సవం

- సాంప్రదాయరీతిలో అమ్మవారి తలంబ్రాల ఘట్టం
- అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి దంపతులు
- భక్తిపారవశ్యంతో పులకించిన భక్తులు

**దేవరకద్ర, జనవరి 13 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం ధనుర్మాసం ముగింపు సందర్భంగా గోదాదేవి కళ్యాణమహోత్సవం అంగరంగా వైభవంగా జరి గింది. ఈ సందర్భంగా దేవ స్థానం ముందున్న మండపం వరకు రంగనాథుడ్ని పల్లకిలో తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణమ హోత్సవాన్ని సాంప్రదాయ రీతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధ మంత్రాల మధ్య గోదాదేవి అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈ కళ్యాణ ధారణ తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. భక్తుల హరినామ శ్మరణతో కళ్యాణమహోత్సవం జరిగే ప్రాంతం మారుమోగింది. అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతుల తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు.



మంగళసూత్రాన్ని చూయిస్తున్న చైర్మెన్ అళహరి

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు..**

మన్యంకొండలో కళ్యాణమహోత్సవం సందర్భంగా స్వామి రంగరాథుడు, గోదాదేవి దంపతులు దేవస్థానం ఆవరణలో పల్లకిలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామిదంపతులను అలంకరించారు. ఈ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



కళ్యాణమహోత్సవానికి హాజరైన భక్తులు

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరోకరికి త్రీవ గాయాలు

**- మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని బంధువుల రాస్తారోకో**



రాస్తారోకో చేస్తున్న మృతుడి బంధువులు

**కల్వకుర్తి, జనవరి 13 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ ప్రక్కన గల ప్రశాంత్ హోటల్ వద్ద ఆదివారం రాత్రి చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో కల్వకుర్తి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన నాగరాజు (32) ఘటన స్థలంలోనే మృతి చెందగా, వంగూరు మండలం కోనేటిపుర్ గ్రామానికి చెందిన శ్రీనుకు రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై మాధవరెడ్డి తెలిపిన కథనం మేరకు... నాగరాజు, శ్రీనులు వెల్దండ మండలం రాచూరు గ్రామ సమీపంలో ఉన్న చాయ పత్తి కంపెనీలో పనిచేస్తున్నారు. పనికి వెళ్ళడానికి కంపెనీ వాహనం కోసం ఎదురు చూస్తున్న సందర్భంలో –మిగతా4లో..



మృతి చెందిన నాగరాజు (ఫైల్)

## మంద జగన్నాథం భౌతికకాయానికి

# రాజకీయ, ప్రముఖుల నివాళి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఇటిక్యాల, జనవరి 13 ప్రభాతవార్త:** మాజీ ఎంపీ మంద జగన్నాథం భౌతిక కాయానికి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని చంపాపేటలోని మందా జగన్నాథం నివాసంలో ఆయన పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. సుధీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, ఆయన మరణం తీరని లోటని మంత్రి జూపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వాసిగా ఆయనతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న మంద జగన్నాథం ఆదివారం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు నివాళులర్పించారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. తన సుధీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, ఆయన మరణం తీరని లోటని ఎంపీ డాక్టర్ మల్లు రవి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వాసిగా ఆయనతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ చంపాపేటలోని ఆయన నివాసానికి చేరుకొని మాజీ ఎంపీ మంద జగన్నాథం భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అదేవిధంగా మాజీ ఎంపీ మంద జగన్నాథం పార్థివ దేహానికి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీఎమ్మెల్యే సంపత్‌కుమార్, అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం, మాజీ ఎంపీ రాములు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మధుయాష్కీ గౌడ్, మందకృష్ణ మాదిగ, రాజయ్య, అబ్రహాం, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా. ఆంజనేయ గౌడ్, మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, టెలికాం సభ్యులు ఇస్మాయిల్, అల్లంపూర్ నియోజకవర్గనికి చెందిన పలువురు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించారు.

అనంతరం అంతిమ యాత్రలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టూరిజం, పర్యావరణ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యేలు సంపత్‌కుమార్, అబ్రహం, మాజీ ఎంపీ రాములు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఉమ్మడి మహబూబ్‌నగర్ మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, నాగర్ దొడ్డి వెంకటరాములు. అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, అలంపూర్ ఇస్మాయిల్, వడ్డేపల్లి శ్రీనివాసులు, కిషోర్, రవి ప్రకాష్‌గౌడ్, కురువ పల్లయ్య, వడ్డేపల్లి మాజీ జెడ్పీటీసీ కాశపోగు రాజు, అల్లంపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డేరన్, మార్కెట్ యార్డు డైరెక్టర్ మహేష్, జోగుల రవి, శేఖర్, తనగల మహేంద్ర, అనోక్ తదితరులు పాల్గొన్నారు.



మంద పార్థీవ దేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి జూపల్లి



పార్థీవ దేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ మల్లురవి, షాద్‌నగర్ ఎమ్మెల్యే



నివాళులర్పించిన మాజీ మంత్రి కేటీఆర్



అంతిమయాత్రలో మందకృష్ణ మాదిగ, మంత్రులు జూపల్లి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు సంపత్ కుమార్, అబ్రహం, గువ్వల బాలరాజు

## ఆర్మీ డే వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం


ఆర్మీ డే వేడుకలకు ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న జవాన్లు

**వెల్దండ, జనవరి 13 ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలో ఈ నెల 15న వెల్దండ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్మీ డే వేడుకలకు హాజరు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మాజీ సైనికులు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సైనిక సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ దేశ సంక్షేమం కోసం సైన్యంలో చేరిన సైనికుల సేవలు వెలకట్టలేనివని,ప్రతి సంవత్సరం ఆర్మీడే ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూ సైనికులతో పాటు మాజీ సైనికులను గౌరవించుకుంటున్నామన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీసీబీ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, సంజీవ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, నాయకులు రామకృష్ణ, మల్లేష్ గౌడ్, సైనికులు పురుషోత్తంచారి, శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.

## బస్వాయపల్లి క్రికెట్‌టోర్నమెంట్ విజేత జీన్గరాల


కప్పు అందుకొంటున్న విజేత జట్టు

**దేవరకద్ర, జనవరి 13 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం బస్వాయపల్లిలో నిర్వహించిన కీర్తి శేషులు జి.శ్రీనివాస్‌రెడ్డి స్మారక క్రికెట టోర్నమెంట్‌లో సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో జీన్గరాల జట్టు విజేతగా నిలిచింది. అలాగే రన్నర్‌గా కోడూర్ జట్టు నిలిచింది. విన్నర్ జట్టుకు శ్రీలత,ప్రతాప్‌రెడ్డిలు రూ. 25వేలు నగదును అందజేశారు. అలాగే రన్నర్ జట్టుకు శ్రీదేవి, కిరణ్‌కుమార్‌రెడ్డిలు రూ. 15వేల నగదును అందజేశారు. విన్నర్, రన్నర్ జట్లకు దాత జి.తిరుపతిరెడ్డి కప్పులను అందజేశారు. బస్వాయపల్లి జట్టుకు దాత ప్రతాప్ రెడ్డి జర్సి ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వి.నరసింహ్మాచారి, బోయరవి, రాఘవేంద్ర, నాగరాజు, గోపాల్, మల్లేష్, రాము, కేశవర్ధన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాషలతో పాటు ఆయా గ్రామాల క్రీడాకారులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథంకు ఘన నివాళ్లు


మంద జగన్నాధంకు నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

**కొత్తకోట జనవరి 13 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు జనంపల్లి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ మంద జగన్నాధం కు ఘనంగా నివాళ్లు అర్పించారు. ముందుగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయనను స్మరిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొని ఘనంగా నివాళ్లు అర్పించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం


ఆర్థికసాయం చేస్తున్న సంస్థ సభ్యులు

**కొత్తకోట జనవరి 13 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణం 11వ వార్డుకు చెందిన సుబేదమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న "జె.ఎస్. రాములు ఫౌండేషన్" స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మూడు వేల రూపాయలు 3000/- ఆర్థిక సహాయం అంద జేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జె.ఎస్. ఆర్.ఫౌండేషన్ నిర్వాహకులు జె.సతీష్ రాజు, 11వ వార్డ్ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్, ఎం.బి.చర్చి చైర్మన్ కృపయ్య, పాస్టర్ నాగభూషణం, ఫోటోగ్రాఫర్ రమేష్ ,కండక్టర్ జయపాల్, మేస్త్రీ బాబు, కర్ణ కుమార్, క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు షిమియాసోన్, సంజీవ, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ గోదాదేవి కల్యాణం


గోదాదేవి కళ్యాణంలో పాల్గొన్న భక్తులు

**చిన్నచింతకుంట, జనవరి 13 ప్రభాతవార్త :** మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలోని ఏడుకొండలైన దేవదాద్రిపై కాంచన గుహాలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయంలో సోమవారం గోదాదేవి కళ్యాణం వేద పండితులు కన్నుల పండుగగా జరిపించారు. శ్రీ మహావిష్ణువు ప్రీతిప్రాయమైన ధనుర్మాసంలో గోదాదేవి మార్గళి వ్రతం చేపట్టి శ్రీ రంగనాథుని అనుగ్రహం పొందిన రోజు భోగి పండుగను జరుపుకుంటారు. ఈరోజున శ్రీ కురుమూర్తి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ విగ్రహాలను ప్రధాన ఆలయంలో ఉంచి వేద పండితులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదాదేవి కళ్యాణాన్ని మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి కన్నులారా గోదాదేవి కళ్యాణాన్ని వీక్షించి పునీతులయ్యారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్పై

**నారాయణపేట టౌన్, జనవరి 13 ప్రభాతవార్త :** ప్రయాణికులు ఒక చోట నుండి మరోచోటికి ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పై ఆంజనేయులు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బస్టాండ్లలో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రయాణికులను, అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో అకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు బ్యాగులు, విలువైన బంగారు వస్తువులు, సెల్ ఫోన్లు జాగ్రత్తగా చూసుకోవాలని ప్రయాణించేటప్పుడు కొత్త వ్యక్తులు మాటలు కలిపి ఏమార్చి దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా తినిబండారాలు ఇస్తే తీసుకోరాదని నారాయణపేట పోలీసులు ప్రయాణికులకు సూచించారు. ప్రజల అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. తనిఖీలు నిర్వహించిన వారిలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.


బస్టాండ్ ప్రాంగణంలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

## ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**ఖిల్లాఘణపురం జనవరి 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఖిల్లా గట్టుపై వెలసిన ఆంజనేయస్వామికి ప్రతి సంవత్సరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆంజనేయ స్వామి భక్తులు మాలధారణ చేస్తారు. ప్రతి ఏటా మకర సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ఈ ఇరుముడి కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి సోమవారం ముఖ్య అతిథిగా హాజరై ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందల సంఖ్యలో ఆంజనేయ స్వామి భక్తులు ఇరుముడి కార్యక్రమం నిర్వహించడం మండల ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం హిందూ సనాతన ధర్మ ఐక్యతను చాటి చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆగారం ప్రకాష్, కెమెరా రాజు అజీమ్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.


దేవాలయంలో ప్రదక్షణ చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

# ఘనంగా సంక్రాంతి బోగి సంబరాలు

### - రంగవల్లులతో కళకళలాడిన ఇంటి ఆవరణలు - బోగిమంటలతో సంబరాలు


తపోవన్ పాఠశాలలో బోగిమంటలు వేస్తున్న విద్యార్థులు

**దేవరకద్ర, జనవరి13 ప్రభాతవార్త:** దేవరకద్ర,కౌకుంట్ల మండలాలల్లో సోమవారం సంక్రాంతి బోగి పండుగ సంబరాలను ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాలలో ఇళ్ళ ముందు రంగురంగుల రంగవల్లికలతో మహిళలు ముగ్గులు వేసి ఇంటి ఆవరణలను సర్వాంగసుందరంగా అలంకరించారు. ముగ్గుల మద్య గొబ్బెమ్మలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్బంగా ఆయా గ్రామాలలోని దేవాలయలలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల కూడళ్ళలో బోగిమంటలు వేశారు.దేవరకద్ర మండలం తపోవన్ పాఠశాలలో బోగిమంటలను ఏర్పాటు చేశారు.సాంప్రదాయరీతిలో ఈ పండుగ వ్రత వేడుకను ఘనంగా జరుపుకొన్నారు. ప్రత్యేక వంటకాలు చేసి పండులను ఆనందోత్సాహాల మద్య జరుపుకొన్నారు. ఆడపడచులంతా పుట్టిళ్ళకు తరలిరావడంతో ప్రతి ఇల్లువారితో కళకళలాడింది. ఈ సందర్బంగా ఆయా గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

**సంబరాలు పలు గ్రామాలలో క్రీడలు...**

**ఆత్మకూరు జనవరి 13 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా సోమవారం రోజు నిర్వహించుకుంటున్న సంక్రాంతి సంబరాలలో భాగంగా మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతోపాటుగా పలు గ్రామాలలో ప్రజలు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. భోగి పండుగలు పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచే చెలి మంటలు కాచుకుంటూ మహిళలు ఇంటిముందు రంగవల్లులతో అలంకరించి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతోపాటుగా మండలంలోని మేడేపల్లి జూరాల తదితర గ్రామాలలో సోమవారం రోజు క్రీడలను ప్రారంభించారు. జూరాల గ్రామంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు వీరేశలింగం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించి యువకులను ఉత్సాహపరిచారు అంతేకాకుండా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడేపల్లి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మేదేపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని క్రీడలను ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందింపజేయాలని పండగ వాతావరణం లో జరుపుకుంటున్న క్రీడలను మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయాగ్రామాలకు చెందిన ప్రముఖులు పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

**సరదాలనిచ్చే సంక్రాంతి ముగ్గుల పోటీలు**

**పెబ్బేరు జనవరి 13 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం నందు యూత్ కాంగ్రెస్ కాలనీ యువకుల ఆధ్వర్యంలో మహిళమానులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిరెడ్డి తెలిపారు. మొదటి బహుమతి రంగం నరసింహ్మా, రెండవ బహుమతి రాజేష్, మూడవ బహుమతి "జై కిసాన్ ఫర్టిలైజ్", స్పాన్సర్స్ గా ముందుకు వచ్చారని తెలిపారు. దీనితో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సహక బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి జ్యోతి (3000), రెండవ బహుమతి గాయత్రి (2000) మూడవ బహుమతి సింధూర (1000), నల్గొవ బహుమతి సంధ్య ముగ్గుల పోటీలో బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు యాదవ్, నర్సింహ్మా, గోపాల్, శ్రీనివాసులు, మాజీ వార్డ్ నెంబర్ రామచంద్ర, రాజు, శ్రీరామ్, రాజా రమేష్, వరప్రసాద్, నరేష్ కాలనీ యువత పాల్గొన్నారు.

## మాజీ సైనికుడి వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**నవాబుపేట, జనవరి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కూచూరు గ్రామంలో నిర్వహించిన మాజీ సైనికుల వాలీబాల్ టోర్నమెంట్ ఉత్కంఠ భరితంగా ముగిసింది. సెమీ ఫైనల్ కొండాపూర్ ఎన్మన్‌గండ్ల టీంలో ఆడగా ఫైనల్‌కు నవాబుపేట యన్మన్‌గండ్ల టీంలు బరిలో నిలిచాయి. ఉత్కంఠ భరితంగా క్రీడాకారులు నువ్వా నేనా అన్నట్టుగా వారి ప్రతిభను కనబరిచాయి. అనంతరం నవాబుపేట మొదటి బహుమతి సాధించగా రెండవ బహుమతి ఎన్మన్‌గండ్ల క్రీడాకారులు నిలిచారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. పెరుమల్ల శ్రీనివాస్‌రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ దాదాపు 94 మంది దేశ సేవలో సైనికులుగా మారిన కూచూరు గ్రామ యువకులను అభినందిస్తూ సైనికులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని నా సొంత ఊరు కూచూరు అని చెప్పుకోవడానికి చాలా గర్వపడుతున్నానని, ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. కృషి పట్టుదల ఉంటే జీవితంలో దేన్నైనా సాధించగలమని స్వామి వివేకానంద ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన మార్గంలో యువత నడవాలని చదువు ఉద్యోగాలతో పాటు అన్నం పెట్టే వ్యవసాయాన్ని కూడా తమ జీవనశైలిలో భాగంగా చేసుకుని ప్రపంచానికి రైతన్నగా కూడా కొనసాగాలని ఆయన మాటల్లో తెలియజేశారు. అనంతరం, కూచూరు వాలీబాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్లకు సైనికులకు మాజీ సైనికులకు సీనియర్ విలేకరి గ్రామానికి సుపరిచితుడు అయినటువంటి రిపోర్టర్ యాదిలాల్‌ను గ్రామ ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు శాలువాతో సన్మానించి ఆయనపై ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. అనంతరం టోర్నమెంట్లో మొదటి విజేత జట్టు నవాబుపేట టీం సభ్యులకు మెడల్స్ తో పాటు షీల్డ్ 10 పదివేల రూపాయల నగదు బహుమతిని, ద్వితీయ విజేత ఎనుమనగండ్ల టీం సభ్యులకు మెడల్స్ తో పాటు సీల్డ్‌ను 5 వేల నగదు బహుమతిని గ్రామ ప్రజాప్రతినిధులు, ముఖ్య అతిథి డా. శ్రీనివాస్‌రెడ్డి ఎంపీపీ అనంతయ్య నాగిరెడ్డి బోజాచారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, క్రీడాకారులు పలు గ్రామాల క్రీడాకారులు కూచూరు గ్రామ సైనికులు పాల్గొన్నారు.

## 'వార్త' క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్

### -నిజాల్ని నిర్భయంగా వెలిబుచ్చే నిజమైన జాతీయ దిన పత్రిక 'వార్త'న్న మున్సిపల్ చైర్మన్


వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్

**భూత్పూర్, జనవరి 13,ప్రభాతవార్త :** తెలుగు జాతీయ దినపత్రిక వార్త నూతనసంవత్సరం 2025క్యాలెండర్లను సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో మున్సిపల్‌చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఇతర నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్బంగా చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ వార్త నిజాల్ని నిర్భయంగా వెలికితీస్తుందని, నిజాల్ని బయటపెట్టడంలో మరే ఇతర పత్రికలు వార్తకు సాటిరావని పేర్కొన్నారు. వార్త ఏపార్టీకి వంత పలుకదని చైర్మన్ స్పష్టం చేశారు. క్యాలెండర్ల ఆవిష్కరణలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మార్కెట్‌కమిటీ మాజీ వైస్‌చైర్మన్ సత్తూర్ నారాయణ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి, భూత్పూర్‌మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఆకుల వెంక టయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మేకల సత్యనారాయణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాము రాథోడ్, మండల గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం యాదయ్య, కౌన్సిలర్ రామకృష్ణ, మాజీ సర్పంచులు అంజనేయులు నాయక్, ఫసియొద్దీన్, మత్స్యకారుల సంఘం భూత్పూర్ మం డల అధ్యక్షుడు గొదుగు వెంకటరాజు, భూత్పూర్ మండల నీటి తీరువా సంఘం మాజీ అధ్యక్షుడు సత్తూర్ అశోక్‌గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

## యువకులు కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలి


టాస్ వేసి క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్ఐకే రాణి

**వీపనగండ్ల జనవరి 13 ప్రభాతవార్త:**యువకులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలి అని వీపనగండ్ల ఎస్సై కె.రాణి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం గోవర్ధనగిరి గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీవైపు దూసుకెళ్తున్న ఈతరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరకదృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఒకేచోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, డివైఎఫ్ఐ గ్రామఅధ్యక్షులు మహబూబ్ సాని, ప్రజా సంఘాల నాయకులు ముంత వెంకటస్వామి, రవి ప్రసాద్, ఖాజా హుస్సేన్, పెద్ద ఖాజా, కె.మద్దిలేటి, మౌలాలి, గ్రామ పెద్దలు ముంత బిచ్చన్న, ఎస్ వెంకటస్వామి, యాదగిరి, బో వెంకటస్వామి, బి. వెంకటస్వామి గౌడ్, మహేశ్వర్ రెడ్డి, యాటగిరి నాగన్న, అహ్మద్ ఆర్గనైజర్స్ కిషోర్ మహేష్, సాయి, కే వెంకటేష్ ,మదుగని శ్రీను తదతరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి బయలు నాటక పుస్తక ఆవిష్కరణ


శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి నాటక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 13 ప్రభాతవార్త:** ప్రపంచానికి కాలజ్ఞానం, జ్ఞాన బోధన కలిగించినటువంటి శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి బయలు నాటకాన్ని వెల్దండ మండలం చెర్కూర్ గ్రామంలో సుమారు 6 దశాబ్దాలుగా నిర్వహిస్తున్నారు. భక్తులు వీరబ్రహ్మేంద్ర స్వామిని ఎంతో భక్తిశ్రద్దలతో పూజిస్తూ స్వామివారి ఆశీస్సులు పొందుతు భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా ఎంతో వైభవోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఇటువంటి వీరబ్రహ్మేంద్రస్వామి బయలు నాటక పుస్తక ఆవిష్కరణను సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తక ముద్రణ దాత మాజీ ఉపసర్పంచ్ నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ బయలు నాటకము కులమతాలకతీతంగా ప్రదర్శించే గొప్ప యజ్ఞం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి భక్త బృందం గోలి దశరథ్ రెడ్డి, జాజాల రామచంద్రయ్య, చెన్నారం వెంకటాచారి, కేశమోని భీమయ్యగౌడ్, వై.రామచంద్రయ్య, చెన్నారం సత్యం, వీరబ్రహ్మం విజయేంద్రచారి, చెన్నారం బిక్షపతి, చెన్నారం ప్రశాంత్, కేశమోని రామచంద్రయ్య, అలీలుద్దీన్, లాలయ్య, లవకుశ రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## వెల్దండ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి13 ప్రభాతవార్త:**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం వెల్దండ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని రంగులతో చక్కని కళాత్మకమైన ముగ్గులు వేశారు. కార్యక్రమానికి వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు పాల్గొని వేసిన ముగ్గులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను, కాపాడుకోని భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొదటి విజేతగా నిలిచిన ఎం.సంజన, రెండవ బహుమతి జి.పూజిత, మూడవ బహుమతి శివమణిలకు క్లబ్ అధ్యక్షులు యెన్నం కృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాన్, నాయకులు అల్వాల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, పూరి వజ్ర లింగం, వై.శ్రీనివాస్ రెడ్డి, క్రీడా కార్యదర్శి అమర్నాథ్ యాదవ్‌తో పాటు క్లబ్ సభ్యులు ఉన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం

### భయపడుతున్న ఆయా కాలనీ వాసులు


వీధి కుక్కల స్వైర విహారం

**మద్దూర్, జనవరి 13 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో వీధి కుక్కల వలన గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రతి కాలనీలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతుండడం వలన చిన్న పిల్లలు బయటకి రావాలంటే భయపడు తున్నారు. చేతిలో కవర్లు కనిపిస్తే చాలు వాటిని లాక్కుంటున్నా యని కొంతమంది మహిళలు తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దేవరకద్రలో అన్నప్రసాద వితరణ

**దేవరకద్ర, జనవరి 13 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ ఈశ్వరవీరప్పయ్యస్వామి దేవస్థానంలో సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలుస భాగ్యమ్మ, మురళిగౌడ్ దంపతుల అధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుజారి నాగరాజుల తో పాటు అశోక్‌గౌడ్, వెంకటయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## 16న వెల్టూర్‌లో ప్రత్యేక సమావేశం

**ఉప్పునుంతల, జనవరి 13 ప్రభాతవార్త:** వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 న వెల్టూర్ లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి పిలుపునిచ్చారు. పెనిమె ళ్ళ, గువ్వ లోనిపల్లి, పిరట్వాన్ పల్లి, అయ్యవారిపల్లి, లత్తిపూర్, ఈరట్వాన్ పల్లి తోపాటు తూర్పు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంప నున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక చేయూత


బాధితులకు నగదు అందజేస్తున్న దృశ్యం

**పెబ్బేరు జనవరి 13 ప్రభాతవవార్త :** పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామానికి చెందిన చాందు పాషా తల్లి అనారోగ్యంతో చనిపోయింది. దహన సంస్కారాల నిమిత్తం తోమాలపల్లి కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా మేఘ రెడ్డి ఆదేశాల మేరకు మేఘన్న అభయ హస్తం కింద 5000/-రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందిచారు. ఈ కార్యక్రమంలో తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, రంగన్న యాదవ్, రామన్ గౌడ్, కాంగ్రెస్ సినియర్ నాయకులు శ్యామ్ సుందర్,టి బోయ రాముడు, చంటి, రాముడు, ఉమేష్ గౌడ్, జి.శివ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## బాల్య మిత్రుడికి ఘనంగా సన్మానం


ఆలయ కమిటీ డైరెక్టర్ గణేష్ ను సన్మానిస్తున్న బాల్య మిత్రులు

**ఉప్పునుంతల, జనవరి 13 ప్రభాతవార్త :** చిన్ననాటి మిత్రుడు గణేష్‌గౌడ్ మామిళ్ళపల్లి ఆలయ కమిటీ పాలకవర్గంలో సభ్యునిగా ఎంపిక కావడంతో బాల్య మిత్రులు సోమవా రం మామిళ్ళపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయ ప్రాంగ ణంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. బాల్య మిత్రుడు ఇంకా బాధ్యతలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారు ఆయనను ఘనంగా సన్మానించారు. సన్మానం సినిమాలో స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు చింత గాళ్ళ మల్లయ్య, సభ్యులు మేడమోని కాశన్న, వెంకటయ్య, ఎండి. జహంగీర్, సుధాకర్, మల్లయ్య, బంగారయ్య, అర్జున్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నగరసంకీర్తన ముగింపు

**దేవరకద్ర, జనవరి 13 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానంలో మంగళవారం నగరసంకీర్తన భజన ముగింపు పూజా కార్యమ్రాన్ని నిర్వహిస్తున్నట్లు దేవస్థాన చైర్మెన్ బీసు నరసింహ్మారెడ్డి సోమవారం తెలిపారు. ప్రతి ఏడాది పట్టణ క్షేమంతో పాటు లోకకళ్యాణం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కావున ఈ ముగింపు కార్యక్రమానికి బజనపరులు, శివస్వాములు, భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని చైర్మెన్ కోరారు.

## ఘనంగా లయన్స్ సేవాసంస్థ స్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి



లయన్స్ సేవాసంస్థ స్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ సేవాసంస్థ స్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో ఘనంగా నిర్వహించారు క్లబ్ ఆధ్వర్యంలో సత్యసాయి సేవాసమితితో కలసిపరిసర గ్రామాల నుండి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 200 మందికి స్వీట్స్, పండ్లు మరియు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలు తెలంగాణ మల్టీపుల్ అన్న దాన సేవా కార్యక్రమ సమన్వయ కర్త, మాజీ గవర్నర్ రాధాకృష్ణ, రీజియన్ చైర్మన్ తెప్పశ్రీనులు హాజరై మాట్లాడుతూ 100సంవత్సరాలకు పూర్వం అమెరికాలో మెల్విన్ జోన్స్ అనే ఇన్సూరెన్స్ ఏజెంట్ కొంతమంది మిత్రులతో కలసి లయన్స్ సంస్థను ఏర్పాటు చేశారని, తరువాత ఈ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించబడి ఎమర్జెన్సీ విపత్తులకు వెంటనే స్పందిస్తూ అనేక రకాల సేవలు ప్రపంచ వ్యాప్తంగా అందిస్తుందన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో కూడా ప్రారంభించిన నాటి నుండి ఈ ప్రాంతంలో ఎన్నో రకాల సేవలు బస్‌షెల్టర్‌లు, కంటి పరీక్షా శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, ప్రభుత్వ పాఠశాలలలో వాటర్ ట్యాంక్స్‌తో పాటు పలు సేవా కార్యక్రమాలు ఎన్నో నిరంతరం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా లయన్స్ కాబినెట్ సభ్యుడు, సత్యసాయి సేవాసమితి కన్వీనర్ హాకీమ్ విశ్వ ప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు దొడ్ల రాధా రెడ్డి, బుసిరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి, వాస రాఘవేందర్, దొడ్ల రాజవర్ధన్‌రెడ్డి, ప్రేమ్ కుమార్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, మరియు సభ్యురాలు లక్ష్మి, సత్య సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 13 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మేల్విన్ జోన్స్ 146వ జయంతిని పురస్కరించుకొని ఆయన సేవలను కొనియాడుతూ, ప్రపంచంలోనే అతి పెద్ద నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ ప్రపంచ వ్యాప్తంగా సుమారు 220 దేశాల్లో నేడు పేద ప్రజలకు పెద్ద మొత్తంలోసేవలందిస్తున్న ఏకైక సంస్థ లయన్స్ క్లబ్ అని, ఆయన జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు నిర్వహించిన వేడుకలలో భాగంగా, సోమవారం కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద గ్రామంలో 75మంది వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశామని సీనియర్ లయన్ మాజీ అధ్యక్షుడు బండెల రామచంద్రరెడ్డి తెలిపారు. దుప్పట్లు పంపిణీకి కుర్మిద్ద గ్రామ సమాజ సేవకులు పి.కృష్ణారెడ్డి, లయన్ బండెల రాంచంద్రారెడ్డి సహకారంతో దుప్పట్లు పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ వి.సంపత్ కుమార్, సిహెచ్.బాలరాజ్, లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవులను ఐక్యమత్యం చేయడమే యాదవ విద్యావంతుల వేదిక లక్ష్యం

- యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకని బాలు యాదవ్



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకని బాలు యాదవ్

**నారాయణపేట టౌన్, జనవరి 13 ప్రభాతవార్త:** యాదవులను ఐక్యమత్యం చేయడమే యాదవ విద్యావంతుల వేదిక లక్ష్యమని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకని బాలుయాదవ్, అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్రకార్యదర్శి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ లో యాదవ విద్యావంతుల జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ యాదవులంతా ఐక్యమత్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా యాదవులు ఐక్యంగా లేని కారణంగా హక్కులను సాధించుకోలేకపోతున్నామన్నారు. యాదవుల ఐక్యత కోసం జనవరి 19న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు శిక్షణలో యాదవ సంఘం, కులసంఘాల ప్రాముఖ్యత తదితర అంశాలగురించి శిక్షణలో తెలియజేయడం జరుగుతుందన్నారు. యాదవులు రాజకీయంతో పాటు విద్యారంగంలో రాణించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో యాదవుల జనాభా ప్రతిపాదికతను బట్టి రావలసిన రిజర్వేషన్లు అమలు చేయడమే లక్ష్యంతో యాదవ విద్యావంతుల వేదిక పోరాటం చేస్తుందన్నారు. ఐక్యత కోసంజిల్లా, మండల గ్రామ స్థాయిలో జాగృతి పరచడమే లక్ష్యమన్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచి ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. అనంతరం రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు వెంకట్ రాములు యాదవ్, రఘువీర్ యాదవ్, గోపాల్ యాదవ్‌తోబాటు యాదవ సంఘం జిల్లా నాయకులతో బాటు తదితరులు ఉన్నారు.

## ఇంటింటా సంక్రాంతి సంబరాలు

**నారాయణపేట టౌన్, జనవరి13 ప్రభాతవార్త:** మూడు రోజులపాటు జరిగే సంక్రాంతి పండుగ వేడుకలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగను జరుపుకుంటారు. మొదటిరోజు భోగి మంటలు, రెండవ రోజు పొంగలి, పిండి వంటలతో దేవుళ్ళకు పూజలు, మూడవరోజు గోపూజలతో ఆనందంగా జరుపుకుంటారు. మొదటిరోజు సందర్భంగా మహిళలు ఇండ్ల వద్ద ఆకర్షణీవంతమైన ముగ్గులు అలంకరణలు, నువ్వులతో చేసిన స్వీట్లు, నువ్వుల రొట్టెలు ప్రత్యేకత అనంతరం భోగి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## ఆకట్టుకుంటున్న హన్మ్య నాయక్ స్మారక క్రికెట్ పోటీలు

**బిజినేపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా లట్టుపల్లి మాజీ సర్పంచ్ హన్మ్యనాయక్ స్మారక గ్రామ స్థాయి క్రికెట్ పోటీలు ఆకట్టుకుంటున్నాయి. లట్టుపల్లి క్రికెట్ క్రీడా ప్రాంగణంలో సోమవారం గిరిజన నాయకుడు మూడవత్ గోవిందు నాయక్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో నిర్వహించే క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని కొత్త పరిచయాలుఏర్పడి గెలుపోటములను సమానంగా స్వీకరించే స్థాయికి క్రీడాకారులు ఎదుగుతారని అన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులనుప్రోత్సహించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చందు లాల్, పాండు నాయక్, భారతి, వెంకటయ్య, సాలేమ్మ, శంకర్ నాయక్, శాంతి, నాయకులు గోపాల్‌నాయక్, పూల్యా నాయక్, శ్రీను నాయక్, చేతన్, మునిందర్, శేఖర్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న గిరిజన సంఘం నాయకులు

# సంక్రాంతికి సై అంటున్న కోడి పుంజులు



పందెం ఆడుతున్న కోడిపుంజులు

**వీపనగండ్ల జనవరి 13 ప్రభాతవార్త :** తెలుగు నామ సంవత్సరం నూతన సంక్రాంతి పండుగ సందర్భంగా రైతుల ఇండ్లకు నూతనంగా పంటలు రావడం తోపాటు వివిధ రకాలైనటువంటి పంటలు తో రైతులు కార్మికులు కర్షకులు సుఖ సంతోషాలతో భోగభాగ్యాలు వర్ధిల్లాలి తమ ఇంటిలో అని భోగిమంటలు వేసుకొని సంక్రాంతి పండుగకు పిల్ల పాపలతో సంతోషంగా గడుపు కొని సంక్రాంతి పండుగ ఈ పండుగకు గంగిరెద్దులు బాలసంత పొల్లు వివిధ రకాల పగటియేషగాళ్ళ పండుగ సందర్భంగా ప్రత్యక్షమై తమ మాటలు పాటల చాతుర్యం తో ప్రజలను ఆకట్టుకొని సంతోషాలను ఇస్తారు. ఈ పండుగ సందర్భంగానే యువతి యువకులు జూదాలపై ఎక్కువగా మక్కువ ఉండే వ్యక్తులు కోలాటాలు బొడ్డెమ్మలు ముగ్గుల పోటీలు పలక భజనలు కబడ్డీ పోటీలు క్రికెట్ తదితర ఆటలను పండుగల సందర్భంగా ప్రోత్సహించి నిర్వహించడం జరుగుతుంది. అదే కోవలోనే కోడిపుంజుల పందాలు కూడా పెద్ద ఎత్తున గ్రామీణ ప్రాంతంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తారు. అయితే ఈ కోడి పందాల ఆటలకు చట్టంప్రకారంగా అవి ఆడటానికి అనుమతులు లేకున్నా పెద్ద ఎత్తున ఈ జూదాలను నిర్వహించి వేలకు వేలు పందాలు కాశి ఆటలు నిర్వహించుకోవడం జరుగుతుంది. అయితే సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపుంజులు తీసుకొని సై అంటూ ఆంధ్రకు తెలంగాణ ప్రాంతం నుండి పోయి అక్కడ పందాలు నిర్వహిస్తూ ఉంటారు. అయితే ప్రధానంగా తెలంగాణలో ఈ కోడి పుంజుల పందాలు కనుమరుగు అవుతున్న ఆంధ్రలో మటుకు ఈ పందాలు సంక్రాంతి పండుగకు జోష్ నింపుకుంటాయి అని చెప్పవచ్చు. ఈ కోడి పుంజుల పందాలతోటే అక్కడ పండుగ వాతావరణం ఒక రేంజ్‌లో ఉంటుంది అని అక్కడికి వెళ్లినటువంటి ప్రేక్షకులు చెప్తూ ఉంటారు. అయితే ప్రధానంగా కోడి పుంజులు రకరకాలు పేర్లతోఉంటాయి అందులో డేగ నెమలి అనే పేర్లతో కోడి పుంజులు ఉంటాయి. ఇవి రెండు కూడా పందెం గెలవడంలో విట్టా అని కోడిపుంజుల పందాలు ఆడేవారు చెబుతుంటారు ఇందులో కాకినెమలి లాంటి రకరకాల కోళ్లు కూడాఉంటాయని వారు చెప్తారు. అయితే వీటికి డేగా అనే కోడి పుంజుకు దాదాపుగా 20వేల నుండి లక్ష వరకు రేటు ఉంటుందని ఆ ప్రకారంగా కోడిపుంజుల పందేలు ఆడే వ్యక్తులు కొనుగోలు చేసి తీసుకు పోతుంటారని నిర్వాహకులు చెప్తుం టారు వీటిని రెండు మూడు నెలల ముందే మేక మాంసం తో పాటు వివిధ రకాలైనటువంటి ఆహార తిండి ని ఎక్కువగా పెడుతుంటారని తెలిపారు. అయితే వీటిని పెంచి అమ్మేట టువంటి వాళ్ళు కూడా పెద్ద ఎత్తున ఉంటారని వాళ్ల తెలిపారు. అయితే ఈ కోడిపుంజుల ఆటకు దేశంలో ఇతర రాష్ట్రాల నుండి కూడా కొన్ని ప్రాంతాలకు వచ్చి ఆటలు ఆడతారని తెలిపారు. కోడిపుంజుల పందాలు అంటే చూసే వారికి ఎంతో ఆనందంగా ఉంటాదని దానిపై ఎక్కువ సంతోషాన్ని గడుపుతారని నిర్వాహకులు తెలిపారు. అయితే ఈ కోడి పుంజుల పందాలు చట్ట విరుద్ధం అయినా ఎక్కువ శాతం దీనిపై కఠినంగా వ్యవహరించాలనిఅంటున్నారు. ఇది తెలంగాణలో మాత్రం దొంగ చాటుగా కోడిపుంజుల పందాలు నడుస్తున్న బహిరంగంగా మాత్రం ఆడటానికి పోలీసులు అనుమతించాలని నిర్వాహకులు తెలుపుతు న్నారు. వాటితో పాటు యువతులు ముగ్గుల పోటీలలో పాల్గొని తమ సంతోషాలను అందరితో పంచుకుంటారు. ఈ రకంగా తెలుగునామ సంవత్సరంలో నూతనంగాజనవరిలో వచ్చేసంక్రాంతి పండుగను వ్యవసాయదారులు కర్షకులు సంతోషంగా నిర్వహించుకోవడం జరుగుతుంది.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పతంగుల పండుగ



పతంగులు ఎగురవేస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

**కల్వకుర్తి, జనవరి 13 ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పతంగులు ఎగరవేసి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ వాసవి వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు హాజరై పతంగులను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు, మన సంస్కృతి సాంప్రదాయాలు పండుగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదంరాఘవేందర్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన కార్యక్రమంలోకోటష్, రవి, వాసవి క్లబ్ సభ్యులు చిదెరే శ్రీనివాసులు, గుగ్గిళ్ళ శంకర్, ప్రకాష్, అశోక్, వెంకటేష్, వనిత క్లబ్ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం

**ఇటిక్యాల, జనవరి13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వావిలాల గ్రామంలో వెలసిన శ్రీశివాంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు కొనసాగుతుండగా సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వావిలాల గ్రామానికి చెందిన లత, లావణ్య, జ్యోతి, అపర్ణ అదేవిధంగా ఉదండాపురం గ్రామానికి చెందిన రాజేశ్వరి మొదటి బహుమతికి ఎంపికైంది. మహిళలకు రూ.5వేల నుండి రూ.1000 వరకు శ్రీ శివాంజనేయ స్వామి ఆలయ కమిటీ తరపున నిర్వాహకులు గ్రామ పెద్దలు బహుమతులను అందజేశారు. అంతేకాక మంగళవారం రాత్రి నుండి నిర్వహించిన భజన పోటీలలో 13 భజన బృందం జట్లు పాల్గొనగా గెలుపొందిన వారికి కూడా శ్రీశివాంజనేయ స్వామి ఆలయ కమిటీ తరఫున గ్రామపెద్దలు, నిర్వాహకులు బహుమతులను అందజేశారు.



ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల అందజేత



వృషభరాజు బండ లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

## వృషభరాజుల పోటీలు ప్రారంభం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 13, ప్రభాతవార్త:** తాడూర్ మండల కేంద్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి యేడాదివృషభరాజుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేకూచకుళ్ల రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వృషభరాజుల బండ లాగుడు పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి యేడాది సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బండలాగుడు పోటీలు నిర్వహించుకోవడం అనవాయితీగా వస్తుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో పోటీలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. అంతర్ రాష్ట్ర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని నలుమూలల నుంచి వృషభరాజుల బండలాగుడు పోటీలకు రైతులు పోటీ దారులు తమ ఎద్దులను తీసుకొని తాడూర్ మండలానికి సంక్రాంతికి పండుగకు ముందుచేరుకొని పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. బండలాగుడు పోటీలకు హాజరైన ఎమ్మెల్యేను పలువురు శాలువాలతోసన్మానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు



రంగవల్లులు వేస్తున్న మహిళలు

**మక్తల్, జనవరి 13 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ సోమవారం భోగి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునే భోగి మంటలను వేసుకొని వేడుకలను ప్రారంభించుకున్నారు. అనంతరం రంగురంగుల ముగ్గులతో తమ ఇంటి వాకిళ్లను మహిళలు, యువతులు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. సాయంత్రం వేళ చిన్నారులకు భోగి పళ్ళను పోసి వేడుకలను జరుపుకున్నారు.

## కోడి పందాలు, పేకాట వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు

**ఇటిక్యాల, జనవరి13 ప్రభాతవార్త:** ఉమ్మడి ఇటిక్యాల ఎర్రవల్లి మండల పరిధిలోని గ్రామాలలో సంక్రాంతి పండుగ, జాతర కార్యక్రమాలు కొనసాగుతున్న సందర్భంగా నిర్వాహకులు కోడి పందాలు, పేకాట ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడుతుందని ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. పండుగను ప్రజలంతా సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని ఎస్సై వెంకటేష్ మండల ప్రజలను కోరారు.

# ఎమ్మెల్యే జీఎంఆర్‌పై ఆరోపణలు వద్దు

## - కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు



మాట్లాడుతున్న భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్

**భూత్పూర్, జనవరి 13 ,ప్రభాతవార్త:** తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) కుల, మతాలకతీతంగా పని చేస్తున్నారని, ఎమ్మెల్యే జీఎంఆర్ కేవలం రెడ్డి సామాజిక వర్గానికి మాత్రమే ప్రాధాన్యతనిస్తున్నారని తమ ఎమ్మెల్యే జీఎం ఆర్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తూ కొందరు పనికట్టుకుని చేస్తున్న అసత్య ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదని భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, బీసీ సామాజిక వర్గంనాయకుడు లిక్కి నవీన్‌గౌడ్ అన్నారు. సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ సామాజిక వర్గం నాయకులు ఎమ్మెల్యే జీఎంఆర్‌పై జరుగుతున్న అసత్య ప్రచారాల్ని తిప్పికొట్టారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని అన్ని వర్గాలతో కలుపుగోరుతనంతో మెలుగుతూ, పిలిస్తేపలికే నాయకుడిగా ఎమ్మెల్యే జీఎంఆర్ మసలుతున్నారని అన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో ఎలాంటి పదవీ లేకున్నా జీఎంఆర్ దేవర కద్ర నియోజక వర్గంలోని అన్నిగ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యల్ని అవగాహన చేసుకున్నారని పేర్కొన్నారు. ఏడాది క్రితంఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎమ్మెల్యే జీఎంఆర్ గ్రామాల్లో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించే దిశంగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రత్యేక రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తున్నారని, ఇంతవరకు ఏఎమ్మెల్యే చేపట్టిన గ్రామాల రివ్యూను తమ ఎమ్మెల్యే జీఎంఆర్ చేపట్టారని, ఇది గిట్టని ప్రతి పక్ష బీఆర్ఎస్ నాయకులు పనికట్టుకుని వర్క్ మైండెడ్‌గా ఉన్న ఎమ్మెల్యే జీఎంఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పనిచేస్తున్న తమ ఎమ్మెల్యేపై ఎలాంటి ఆరోపణలు వచ్చినా సహించేది లేదని, కాంగ్రెస్ పాలనలో ఏడాదిలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని అన్నారు. విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్ గౌడ్, మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్అధ్యక్షుడు జైదు శ్రీనివా సులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతి రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి నర్సింహులు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్, మండల ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఆగిరిరవి, మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకుడు గోవర్ధన్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తమన్నగౌడ్, మాజీ సర్పంచి లక్ష్మయ్యతో పాటు నాయకులు మొల్గర వెంకటేష్, నర్సింహులు, మాసగౌడ్, గడ్డం శ్రీనివాసులు, దెంది లక్ష్మికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా...

## - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, జనవరి 13 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన నాగరాజు ఆదివారం రాత్రి చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయంగా రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా సహాయం అందే విధంగా చూస్తానని, మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తానన్నారు. అదే విధంగా తిమ్మరాశిపల్లిలో జంగయ్య కుటుంబ సభ్యులను, జూపల్లి గ్రామంలో శ్రీను, ఎల్లయ్యగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.4 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే వెంట పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా నాయకులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## ముసాయిదా బిల్లు ప్రతుల దగ్ధం



ముసాయిదా బిల్లు ప్రతులను దగ్ధం చేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, జనవరి13 ప్రభాతవార్త:** నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో ఏఐయుకెఎస్, సిపిఎం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ముసాయిదా బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం ఏఐయుకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాము. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ రామ్‌రెడ్డి, మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ 20142018 రెండు విడతలుగా కేంద్రంలో అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతులకు స్వామినాథన్ సిఫారసులను అమలు చేసి దేశ రైతంగాన్ని బలోపేతం చేయుటకై రైతులు వ్యవసాయ పంటలకు పెట్టిన పెట్టుబడి పై అదనంగా 50 కలిపి ధర నిర్ణయించి 2022 నాటికి దేశ రైతన్న అనాటి ఆదాయాన్ని రెండింతలు చేస్తామని ప్రకటించారు. అనతి కాలంలోనే రైతు వ్యతిరేక కార్పొరేట్ వ్యవసాయ చట్టాలు తీసుకురావడం జరిగిందని చట్టాల నిరసిస్తూ దేశవ్యాప్తంగా 500 రైతు సంఘాలు ఒక వేదికను ఏర్పాటు చేసుకొని సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కేయం ఏర్పాటు చేసుకొని ఢిల్లీలో 13 నెలల పాటు పెద్ద ఎత్తున రైతు ఉద్యమం నిర్వహించడం జరిగిందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రైతంగానికి క్షమాపణ చెప్తూ నల్లచట్టం వెనక్కి తీసుకోవడం జరిగిందని అన్నారు. మళ్ళీ అవే పాత చట్టాలను రూపం మార్చి అమలు చేయడం కోసం నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకురావడం కోసం ముసాయిదా బిల్లును ప్రవేశ పెట్టడం దాంట్లో భాగమైందని అన్నారు. ముసాయిదా బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి, ప్రశాంత్, అంజయ్యగౌడ్, గోపాల్, వెంకట్ రాములు, నారాయణ, దామోదర్, బాలరాజ్, సదానందం, లక్ష్మణ్తో బాటు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా గోదాదేవి కళ్యాణం



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 13 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలోని శ్రీ లక్ష్మిపద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిసంవత్సరం బోగిపర్వదినాన్ని పురస్కరించుకొని గోదాదేవి కళ్యాణాన్ని కన్నుల పండుగగా వేదమంత్రోచ్చరణల మధ్య అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కల్వ మనోహర్ ఆధ్వర్యంలో గోదాదేవి కళ్యాణానికి పూర్తి ఏర్పాట్లు చేయగా...సోమవారం మధ్యాహ్నం గోదాదేవికళ్యాణాన్ని వేదపండితులు మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు మధ్య భక్తుల సమక్షంలో గోదాదేవి కళ్యాణం ప్రక్రియను పూర్తిచేశారు. భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ కల్వ మనోహర్ పేర్కొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఘనంగా ధన్వంతరి వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**అయిజ జనవరి13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉత్తనూర్ గ్రామంలో వెలసిన ధన్వంతరి వెంకటేశ్వర స్వామి కళ్యాణం సోమవారం కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత ధన్వంతరి వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు ఆలయ అర్చకులు వాసుదేవయ్య, సత్యం తదితరులు ఆలయ ప్రాంగణంలో ముత్యాల తలంబ్రాలు పోసి కళ్యాణం జరిపించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను చిన్న రథంపై ప్రతిష్టించి గ్రామంలోని దశమికట్ట వరకు ఊరేగింపు నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకొని పరిసర ప్రాంత భక్తులు ధన్వంతరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని రథోత్సవంలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక



**మక్తల్, జనవరి 13 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని సంగంబండ ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థిని మేఘ వర్ష జాతీయ స్థాయిషూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, కోచ్ బి.గోపాలం తెలిపారు. ఇటీవల జరిగిన సీనియర్ మహిళల షూటింగ్ బాల్ పోటీల్లో అసమాన ప్రతిభను కనబరిచిన మేఘ వర్ష జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ నెల 17 నుంచి 20వరకు ఒడిశా రాష్ట్రంలోని పూరి పట్టణంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో మేఘ వర్ష పాల్గొంటుందని వారు తెలిపారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధి వార్త దినపత్రిక

■ ప్రజా సమస్యలను వెలికి తీసి వాస్తవ కథనాలను రాయాలి : ఎస్సై నాగరాజు



వార్త దినపత్రిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై నాగరాజు

**లింగాల, జనవరి13 ప్రభాతవార్త:** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వార్త దినపత్రిక పనిచేస్తుందని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంలో వార్త దినపత్రిక ముందు స్థానంలో ఉందని ఎస్సై నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో వార్త దినపత్రిక 2025 క్యాలెండర్‌ను మండల రిపోర్టర్ టి.రాజుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎస్సై నాగరాజు మాట్లాడుతూ వార్త దినపత్రిక పత్రికా రంగంలో ప్రత్యేక స్థానం ఉందని ఎప్పటికప్పుడు వార్తలు పంపించి గొప్పప్రజాదరణను పొందిందని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీసి వాస్తవ కథనాలను రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రిపోర్టర్ టి.రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాల మహానాడు మండల కన్వీనర్, కో కన్వీనర్ ఎన్ని



నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

**తెలకపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** జాతీయ మలవహానాడు మండల కన్వీనర్, కో కన్వీనర్ ను జిల్లా జనరల్ సెక్రెటరీ గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని యోగ భవనంలో మండల మాల మహానాడు సభ్యులు పాల్గొని జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు జిల్లా జనరల్ సెక్రెటరీ గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గా దాసరి చెన్నయ్య, కో కన్వీనర్‌గా తుమ్మచరణ్, సలహాదారులుగా చింత. కృష్ణయ్య, తుమ్మ బొందయ్య, చింత చెన్నయ్య, గాజుల భీముడు, తుమ్మ ప్రభాకర్, కలమంద విజయ్, తుమ్మ రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి చిత్తసత్తి చేతుల మీదుగా నియమాక పత్రాలను అందజేశారు.

## అంబులెన్స్‌లో డెలివరీ



**ఖిల్లాఘణపురం జనవరి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన గర్భిణీ స్త్రీ కృష్ణవేణి స్థానిక ప్రభుత్వాసుపత్రికి సోమవారం పురిటి నొప్పులు రావడంతో డెలివరీ కోసం వచ్చింది. డెలివరీ ఇబ్బంది కావడంతో స్థానిక అంబులెన్స్ అందుబాటులో లేవుకపోవడంతో పెద్దమందడి కి చెందిన అంబులెన్స్‌లో వనపర్తి ఎంసిహెచ్ ఆసుపత్రికి తరలిస్తుండగా ఘన్పూర్ దాటగానే అంబులెన్స్ లోనే డెలివరీ అయిందని ఇది కృష్ణవేణికి రెండవ కాన్పు మగ పిల్లవాడు జన్మించాడని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు డెలివరీ చేసిన ఈఎంటి బిందు, పైలెట్ యోగేశ్వర్, ఆశా కార్యకర్త తిరుపతమ్మ తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలింపు

**కృష్ణ, జనవరి 13 ప్రభాతవార్త:** కృష్ణ మండలం, గుడేబల్లూరు గ్రామం నుండి హిందూపూర్ వైపు వెళ్తున్న కెఎ33 బి4764 నెంబరు గల టిప్పరును ఆదివారం రాత్రి 9 గం.లకు కృష్ణ ఎస్సై నవీద్ అనుమానం వచ్చి ఆపి తనిఖీ చేయగా, అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్టు గుర్తించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న యాదగిరికి చెందిన ట్రక్కు డ్రైవర్, ఓనర్ రామును పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి దర్యాప్తు చేస్తున్నామని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్

**మహబూబ్‌నగర్ జనవరి 13 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం ఏనుగొండలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి ప్రాంగణంలో గౌడ ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ 2025 సంవత్సర క్యాలెండర్ ను మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. అదేవిధంగా శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి రాజయ్యగౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, చంద్రకుమార్ గౌడ్, సాయిలుగౌడ్, లోకయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, బాలరాజు గౌడ్, నారాయణ గౌడ్, పురుషోత్తం గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కనువిందు చేసిన సంక్రాంతి రంగవల్లులు

**జడ్చర్ల జనవరి 13 ప్రభాతవార్త:** శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఎంప్లాయిస్ కాలనీలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంక్రాంతి పండుగలో భాగంగా మొదటి రోజు భోగి పండుగ సందర్భంగా ఆనవాయితీగా వస్తున్న ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ రంగవల్లులు సంస్కృతిలో అంతర్భాగమని ఇవి భావితరాలకు అందించవలసిన బాధ్యత మనపై ఉన్నదని, సంక్రాంతి పండుగవిశిష్టతను వివరించడంతో పాటు ప్రస్తుత తరాల బాధ్యతలను కాలనీ అధ్యక్షులు బండారి రాజేష్ గౌడ్ గుర్తు చేయడం జరిగింది. మహిళా ప్రతినిధులు అరుణ మాట్లాడుతూ రాబోయే రోజులలో మరింత పోటీగా ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ముగ్గుల పోటీలోన్యాయ నిర్ణీతలుగా బాలమణి, గాయత్రి మరియు కౌన్సిలర్ ఉమాదేవిలు వ్యవహరించారు. ఈ ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి చంద్రకళ, భువన వాణి, ద్వితీయ బహుమతి అరుణ, యశస్వి, తృతీయ బహుమతి మానస, అనురాధలు గెలుచుకోవడం జరిగింది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ కోశాధికారి రత్నశేఖర్ కల్వోజు, సాంస్కృతిక కార్యదర్శి భాస్కర్ యలకంటి, గంట వెంకటేశ్వర రెడ్డి, రాసమల్ల నర్సింహులు, నోముల కృష్ణయ్య, సంస్కార భారతి సభ్యులు రాధాకృష్ణ, నిర్మల, చంద్రకళ, ప్రభావతి, దీప, రాజేశ్వరి, లక్ష్మి రాధ, సునీత తదితరులు పాల్గొన్నారు.



పాలమూరు న్యూ గంజ్ గుట్టపై వెలిసిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గోదాదేవి కల్యాణోత్సవం కన్నుల పండగ నిర్వహించారు.

# కన్నుల పండుగగా గోదాదేవి కళ్యాణం

**బిజినేపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదిన వేడుకల్లో భాగంగా బిజినేపల్లి, వట్టెం,పాలెం శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం శ్రీగోదాదేవి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో కల్యాణ మహోత్సవం బ్రాహ్మణులచే అత్యంత వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో మూలమూర్తులకు వేకువజామున నుంచి ప్రభాతసేవ, అభిషేకాలు తదితర నిత్యపూజలు నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం భోగి సోమవారం గోదాదేవి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి ఆలయంనుంచి గోదాదేవి అమ్మవారిని వేలాదిమంది భక్తులు మేళతాళ మంగళవాయిద్యాల నడుమవేద పండితుల మంత్రోచ్ఛారణలతో శ్రీనివాస ప్రాంగణంలోనికల్యాణ మండపం వద్దకుతోడ్కొని వచ్చారు. గోదాదేవి కల్యాణాన్ని వేదపండితులు, అర్చకు లు వైభ వంగా నిర్వహించారు. వివిధ రకాల ఫలపుష్పాలతో కల్యాణ వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వేలాది మంది కూర్చొనేందుకు భారీ గ్యాలరీని నిర్మించారు.విష్వక్సేన పూజ, పుణ్యహావచనం, కంకణ



వట్టెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవం

ధారణ, సూత్రధారణ, తలంబ్రాలతో గోదా రంగనాథుల కల్యాణం రమణీయంగా నిర్వహించారు. మేళతాళ మంగళ వాయిద్యాలు వేద మంత్రోచ్ఛారణల నడుమ భక్తిశ్రద్ధలతో కల్యాణక్రతువును నిర్వహించారు.గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. చైర్మన్ సందడి ప్రతాప్ రెడ్డి,



గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

వాస ఈశ్వరయ్య రామచంద్రారెడ్డి, సురేందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, పాండు రంగా రెడ్డి, జక్ పాల్‌రెడ్డి, బండారు రాజశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, సందడి దేవేందర్‌రెడ్డి,హకిం మురళీ,బాలకృష్ణ, ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి, నరసింహాచార్యులు, తివారీ, విజయ్, నవీన్, శ్రీమన్నారాయణ వికాశ తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డ చదువుకు ఎమ్మెల్యే ఆర్థిక చేయూత

■ ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేత



ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి నగదు అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి

**బిజినేపల్లి జనవరి 13 ప్రభాతవార్త:** డాక్టర్ కావాలనే కోరికతో మొదటి ప్రయత్నంలోనే నీట్‌లో ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ సీటు సాధించింది. కానీ, కాలేజీ ఫీజు కట్టలేని ఆ నిరుపేద బిడ్డకు ఆర్థిక సమస్యలు గుదిబండగా మారడంతో ఆ విద్యార్థి విద్యాభ్యాసానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి భరోసనిచ్చారు. శాయిన్‌పల్లి తండాకు చెందిన రాము నాయక్ దేవులి కూతురు పూజకు దిక్కుతోచని స్థితిలో ఉన్న నిరుపేద విద్యార్థినిపరిస్థితిని గ్రామ సర్పంచ్ మస్కూరి అవంతి శంకర్, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పూజ చదువుకు అండగా నిలిచారు. ఆ విద్యార్థి విద్యాభ్యాసానికి అండగా ఉంటానని భరోసని చ్చారు.పేదింటి బిడ్డ చదువుకు అవసరమైన రూ.40 వేలఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా అందించారు.బట్టి విక్రమార్క మాట్లాడుతూ లక్ష్యం ఉన్నతమైతే ఏదైనా సాధిస్తారని విద్యార్థులకు హితబోధ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే పేద విద్యార్థులు విద్యలో రాణిస్తున్నారని చెప్పారు. దాతలు అందించిన ఆర్థిక సహకారంను పొందినవారు తిరిగి సమాజానికి తమ దాతృత్వంను చాటాలని కోరారు.పేద విద్యార్థులకు ఆర్థిక సాయంతో పాటు ఉన్నత విద్యాభ్యాసం చేసేలా ప్రోత్సహిస్తున్న మాజీ సర్పంచ్ అవంతి శంకర్, గ్రామ యువకులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిలు అభినందనలు తెలిపారు.

## ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్దాం

■ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుల్ల రాజేష్‌రెడ్డి



గౌడ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**బిజినపల్లి,జనవరి13 ప్రభాతవార్త:** సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ పాపన్నగౌడ్ అని ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సర్దార్ పాపన్నగౌడ్ గౌడ సంఘ భవనాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అణచి వేత, వివక్షకు వ్యతిరేకంగా పాపన్నగౌడ్ ప్రదర్శించినఆత్మగౌరవ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని అన్నారు.ఆయన కృషిని ఆదర్శంగా తీసుకుని గౌడ కులస్తులు ముందుకు సాగాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో గౌడులకు ఇచ్చిన హామీలను దశల వారిగా పరిష్కరించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.అనంతరం గౌడ కులక్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు కార్యక్రమంలో అంతటి రాజేందర్‌గౌడ్, అధ్యక్షులు అంతటి వేణుగోపాల్‌గౌడ్, పేట అమృతమ్మ, కాటారం శ్రీనివాస్‌గౌడ్ మారేపల్లి చంద్రగౌడ్, అమికె భగవంతుగౌడ్, మండల మల్లేష్‌గౌడ్, వంగ రామన్‌గౌడ్, గార్లపాటి నరేందర్ గౌడ్,కిరణ్ కుమార్ గౌడ్, అంతటి గణేష్‌గౌడ్, పేట అనిల్‌గౌడ్,కాటగౌని శ్రీనివాస్ గౌడ్,నాగన్నగౌడ్, నారాయణగౌడ్,ఆయా గ్రామాల గౌడ కులస్తులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలో మాజీ ఎంపీ మంద జగన్నాథంకు నివాళులు

**ఇటిక్యాల,జనవరి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన నాగర్‌కర్నూల్ పార్లమెంటు మాజీ సభ్యులు నాలుగు సార్లు ఎంపీగా పనిచేసిన దళిత మేధావి, సీనియర్ రాజకీయ నాయకుడు అలంపూర్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసిన మాజీ ఎంపీ మంద జగన్నాథం అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు చెందిన ఆయన అభిమానులు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఎర్రవల్లి చౌరస్తాలో మాజీ ఎంపీ మంద జగన్నాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎర్రవల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్ ఆయన మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడిగా తెలంగాణ ప్రభుత్వంలో రెండు సార్లు ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధిగా పనిచేశారని ఆయన ఎంపీగా ఉన్ననియోజకవర్గంలోని గ్రామాలు, అలాగే సొంత నియోజకవర్గమైన అల్లంపూర్ నియోజకవర్గాన్ని సొంత గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోయేందుకు కృషి చేశారని ఆయన



మాజీ ఎంపీ మంద జగన్నాథం చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

మృతి బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించేందుకు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్, అల్లంపూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జోగుల రవి, రాగన్న, పెద్ద లక్ష్మన్న, రాజ్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటన్న,అల్లా బకాష్, నాగరాజు,అల్లభాకాష్,యువరాజు,నరసింహ,నారాయణ రామ్‌రెడ్డి, మునుస్వామి, సుందర్, లోకరెడ్డి,రాజు,శ్రీను, కృష్ణసాగర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి శిఖరం గాలిగోపురం నిర్మాణానికి విరాళం

**ధన్వాడ, జనవరి13 ప్రభాతవార్త:** శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో శిఖరం గాలిగోపురం నిర్మాణానికి చెట్టు కింది ఆంజనేయులు లక్ష రూపాయలను అందించారు. దాతల సహకారంతో గాలిగోపురం శిఖర నిర్మాణ పనులు ముందుకు సాగుతున్నాయి . పనులు సైతం పూర్తి దశకు చేరుకున్నాయి. గుడిలోని మూల విరాట్‌కు ఎంత ప్రాముఖ్యత ఉంటుందో గోపురానికి సైతం అంత ప్రాముఖ్యత ఉంటుంది. గోపురాన్ని గర్భగుడికి తల వాకిలిగా భావిస్తారు. అక్కడే దేవుడిపాదాలు అదృశ్యంగా ఉంటాయని అగమ శాస్త్రం చెబుతుంది.ధన్వాడలో గ్రామపెద్దల సహకారంతో గాలి గోపురం శిఖర నిర్మాణ పనులు పూర్తి చేరుకోవడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆంజనేయులు ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందిం



గాలిగోపురం నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేస్తున్న దృశ్యం

చారు.ఈ సందర్భంగా ఆంజనేయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సుంకు నరసింహులు, ఉమేష్ కుమార్, సత్యనారాయణ గౌడ్, బాలకృష్ణయ్య, టీచర్ గోవర్ధన్‌గౌడ్, శివాజీ, చెట్టు కింది రమేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష 2025 పోస్టర్ విడుదల

**నారాయణపేట టౌన్, జనవరి13 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2025 పోస్టర్ ను సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం ఆయన తో బాటు ప్రిన్సిపల్స్ మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి భోజనం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రవేశ పరీక కోసం ఐదవ తరగతి నుండి 9వ తరగతి వరకు గల తరగతులకు పరీక్ష నిర్వహిస్తారు అన్నారు. చివరి తేదీ ఫిబ్రవరి 1. 2. 2025 కాగా ఫిబ్రవరి 23న పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంతు, కౌన్సిలర్ సలీం, డైరెక్టర్ శరణప్ప, ఆయా గురుకులాల ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్ ఉన్నారు.



పోస్టర్ విడుదల చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### మరొకరికి తీవ్ర గాయాలు

మొదటి పేజీ తరువాయి భాగం..

దేవరకొండ నుంచి జడ్చర్ల వైపు వెళ్తున్న లారీ ఫుట్‌పాత్‌పై ఉన్న వాళ్లపైకి దూసుకెళ్లడంతో ప్రమాదం చోటు చేసుకుంది. మృతుడు నాగరాజుకు భార్య, పాప,బాబు ఉన్నారు.ప్రమాదంలో గాయపడిన శ్రీనుకు ప్రథమ చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుఎస్ఐ పేర్కొన్నారు. మృతదేహానికి పోస్ట్ మార్టంచేయించి కుటుంబ సభ్యులకు అప్పచెప్పినట్టు తెలిపారు. సోమవారం ఉదయం ప్రమాదం జరిగిన స్థలంలో మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు లారీ యజమాని వచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో, ఆందోళన చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడి బంధువులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు

**నారాయణపేట టౌన్, జనవరి 13 ప్రభాతవార్త:** దామరగిద్ద తండాలో ఆంజనేయ స్వామి యాత్ర ఉత్సవాలను తాండ వాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేక అలంకరణల మధ్య పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి నైవేద్యంగా తీపి వంటలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అలా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఉత్సవాల్లో రెట్ట పట్ల కార్యక్రమం నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## గొడవలకు పాల్పడితే చట్టం ప్రకారం చర్యలు

టోర్నమెంట్ నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలి : ఎస్సై వేణు



మాట్లాడుతున్న ఎస్సై వేణు

**మూసాపేట్, జనవరి 13 ప్రభాతవార్త :** మండలంలోని కొని గ్రామాల యువకులకు పెద్దలకు సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో నిర్వహించే ముగ్గుల పోటీ వాలీబాల్ కబడ్డీ పోటీ టోర్నమెంట్‌లు నిర్వహించే యువకులు ముందుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గొడవలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని కమిటీ సభ్యులకు మూసాపేట సబ్ ఇన్‌స్పెక్టర్ ములకలపల్లి వేణు సూచించారు. అలాగే పండగ సందర్భంలో మైనర్లకు బైకులు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలి. చిన్నపిల్లలు పొలం దగ్గరికి వెళ్ళినప్పుడు నీటి గుంతలకు దూరంగా ఉండేటట్లు చూసుకోవాలని, గాలి పటాలు ఎగురవేస్తున్న సమయంలో మిద్దెల పై నుండి క్రిందకు పడే అవకాశాలు ఉంటాయి. అలాగే గాలి పటం ఎగురవేస్తూ కరెంటు వైర్లకు తగిలి కరెంట్‌షాక్ తగిలే సందర్భాలు ఉన్నాయి కాబట్టి తల్లిదండ్రులు పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్త వహించాలని అన్నారు.

## సామాజిక కార్యకర్త మహబూబ్ అలీకి ఘన సన్మానం



సామాజిక కార్యకర్త మహబూబ్ అలీ సన్మానిస్తున్న మాతృభూమి ఫౌండేషన్ నిర్వాహకులు

**ఉప్పునుంతల, జనవరి13 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో మాతృభూమి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అచ్చంపేట పట్టణంలో శ్రీ అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు, ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీని ఘనంగా సన్మానించారు. మహబూబ్ అలీ పలు సామాజిక కార్యక్రమాలు చేయడంతో మాతృభూమి దశాబ్దఉత్సవాల్లో పురస్కరించుకొని నిర్వాహకులు ఆయనను గుర్తించి ఘనంగా సన్మానించి షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సతీమణి అమ్రాబాద్ మాజీ జెడ్పిటిసి సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డా. చిక్కుడు అనురాధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం మాతృభూమి పౌండేషన్ నిర్వాహకులు మంజుల రమాకాంత్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మండికారి బాలాజీ, పుట్ట శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## చెరువు నీటిలో పడి వ్యక్తి మృతి

**తెలకపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు చెరువు నీటిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది స్థానిక ఎస్సై బి. నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోనిలక్నారం గ్రామానికి చెందిన మన్యం మహేష్ (40) అనే వ్యక్తి సోమవారం ఉదయం అదే గ్రామానికి చెందిన దాసర్ల సుధాకర్ అనే వ్యక్తి వద్దకు కూలి పనికి వెళ్లి మధ్యాహ్నం దాదాపు 2గంటల సమయంలో బహిర్భూమికి అని వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువు నీటిలో పడిఊపిరాడక మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య మన్యం తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**తెలకపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన సింగరాజు శేఖర్ (39) అను వ్యక్తి గత రెండు సంవత్సరాల నుండి మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా జులాయిగా తిరుగుతుండగా ఇటీవల అతని భార్య మంగమ్మ, మృతుని తండ్రి రాములు మందలించగా అది మనసులో పెట్టుకున్న సింగరాజు శేఖర్ ఈనెల 8న పురుగుల మందు త్రాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య సింగరాజు మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.